విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

గురువారం 13 మార్చి, 2025. 4 పేజీలు

త్రిసభ్య కమిటీ ఊసేది ?

విశాలాంధ్ర - కావలి : కావలి పట్టణంలోని విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ కేంద్రంలో జరుగుతున్న అక్రమాలు, మహిళల అధ్యాపకులు, విద్యార్థులపై వేధింపులకు సంబంధించి బుధవారం జరగాల్సిన త్రిసభ్య కమిటీ విచారణ నిర్వహించకపోవడంపై విమర్శలు వెల్లివేతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు కూడా అందరూ అప్రమత్తంగానే ఉన్నారు. అయినా ఎవరు రాకపోవడంతో దీని వెనక కారణం ఏమిటనేది తీవ్ర చర్చినియాంసంగా మారింది.

...తరువాయి 2వ పేజీలో

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు

- సబ్ కలెక్టర్ తిరుమణిశ్రీ పూజ
- అయ్యవారిపల్లిలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని పరిశీలన

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి రెవిన్యూ గ్రామం సర్వే నెంబర్ 4 లోని ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో ఉన్న ఇటుక బట్టీలను తక్షణం ఖాళీ చేయాలని, లేదంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు.కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని పత్రికలలో వరుస కథనాలు రావడంతో సబ్ కలెక్టర్ ఎట్టకేలకు స్పందించారు. క్షేత్రస్థాయిలో ఉంటూ స్థానిక పరిస్థితులను వీఆర్వోలు, సర్వేయర్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఒక్క సెంటు కూడా ఆక్రమణలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సబ్ కలెక్టర్ వెంట తహశీల్దారు షేక్ అబ్దుల్ హమీద్, వీఆర్వో నారాయణ, సర్వేయర్ సింగయ్య తదితరులు ఉన్నారు.

స్వర్ణాంధ్ర - 2047 యాక్షన్ ప్లాన్‌పై

వర్క్ షాప్

విశాలాంధ్ర - బ్యూరో నెల్లూరు: నియోజకవర్గ స్థాయి స్వర్ణాంధ్ర-2047 ప్రణాళిక తయారు చేయడంలో నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు అత్యంత శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో స్వర్ణాంధ్ర - 2047 యాక్షన్ ప్లాన్‌ను నియోజకవర్గ స్థాయిలో తయారు చేసేందుకు, జిడిడిపిపై వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు వర్క్ షాప్ జిల్లా ప్రణాళిక శాఖ అధికారి నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఆర్థిక సంవత్సరం 2025-26 నకు నిర్దేశించిన 15శాతం లక్ష్యాన్ని సాధించడానికి స్థూల నియోజకవర్గ దేశీయ ఉత్పత్తి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ప్రజల ఆరోగ్యం, ఆనందం, సంపద సృష్టి తో పాటు స్థిరమైన వృద్ధి రేటు లక్ష్యమన్నారు. నియోజక వర్గానికి ప్రత్యేకంగా అధికారుల వ్యవస్థ లేనందున మండల, జిల్లాస్థాయి విజన్ ప్లాన్ రూపొందించినట్లుగానే అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్వర్ణాంధ్ర 2047లో భాగంగా దేశ స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి రూపొందించిన ప్రణాళికయని, ఈ ప్రణాళిక స్థానిక అవసరాలను, భవిష్యత్తు అవసరాలను, మరియు ఆర్థిక, సామాజిక, పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక రంగాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా ప్రాంతీయ రహదారుల విస్తరణ, రవాణా వ్యవస్థ విస్తరణ, ప్రతి ఇంటికి శుద్ధి చేసిన నీరు అందుబాటులో ఉండేలా చర్యలు ఉండాలన్నారు. అలాగే గ్రామీణ, పట్టణ విద్యుత్ సరఫరా మెరుగు పర్చడం, వంద శాతం విద్యుదీకరణ లక్ష్యం గా ఉండాలన్నారు. అదేవిధంగా ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెంపులో భాగంగా స్థానిక పరిశ్రమలను ప్రోత్సా హించడంతో పాటు యంఎస్‌యంఈ లను ప్రోత్సాహించాలన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, వృత్తిపరమైన శిక్షణ నందివ్వాలన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులకు ప్రోత్సాహం అందించాలన్నారు. అలాగే ఆరోగ్యం, వైద్య సేవల విభాగం లో ప్రాథమిక, ద్వితీయ, తృతీయ స్థాయి వైద్య సేవల విస్తరణ, పోషకాహార పెంపుదల,ఆరోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తించి పరిష్కరించే చర్యలు చేపట్టాలన్నారు.

2 లో

నెల్లూరులో కూటమి ప్రభుత్వంపై 'యువత పోరు'

విశాలాంధ్ర - బ్యూరో నెల్లూరు: విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని, గత ఎన్నికల హామీలను అమలు చేయాలంటూ వైసీపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైసీపీ అధిష్టానం పిలుపు మేరకు బుధవారం నెల్లూరు యువత పోరును నిర్వహించారు. యువత, విద్యా ర్థుల నినాదాలతో నెల్లూరు నగరంలో వేలాదిగా తరలి వచ్చిన విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, అక్కడ నుంచి కలెక్టరేట్ వరకు పెద్దఎత్తున ర్యాలీగా వచ్చిన వేలాదిమందితో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం తమని రోడ్డుమీదకి లాగేసిందంటూ విద్యార్థుల ఆవేదన ఈ కూటమి ప్రభుత్వానికి కల్పించలేదా అని ప్రశ్నించారు.

2 లో

మాస్ కాపీంగ్‌కి తావు లేదు

విద్యాశాఖ గుంటూరు రీజనల్ జాయింట్ డైరెక్టర్ లింగేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర - కావలి: ప్రస్తుతం జరుగుతున్న ఓపెన్ ఇంటర్, టెన్త్ పరీక్షలకు సంబంధించి మాల్ ప్రాక్టీస్, మాస్ కాఫి ఇంగుకు తావు లేకుండా చూస్తున్నట్లు విద్యాశాఖ గుంటూరు రీజినల్ జాయింట్ డైరెక్టర్ లింగేశ్వర్ రెడ్డి తెలిపారు బుధవారం ఆయన కావలి పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం కావలి డిప్యూటీ డిఈఓ కార్యాలయంలో మాట్లాడుతూ మాస్కాపిం గారోపణలపై పరిశీలించినట్లు చెప్పారు. అందరూ అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. తప్పులను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమం ఆయన వెంట డిప్యూటీ డిఇఓ హరిప్రసాద్ ఎంఈఓ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర - 2047 యాక్షన్ ప్లాన్‌పై వర్క్ షాప్

మొదటి పేజీ తరువాయి..

అలాగే విద్యా రంగం ఆధునీకీకరణలో భాగంగా ప్రతి గ్రామంలో పాఠశాలలు, స్మార్ట్ క్లాసులు, డిజిటల్ విద్య, ఈ-లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌లు, ఇంటర్నేషనల్ స్థాయిలో పరిశోధన సంస్థల ఏర్పాటు తదితర అంశాలతో పాటు చెరువుల , కుంటల సంరక్షణ, పర్యావరణ హిత ఉత్పత్తుల వినియోగ ప్రోత్సాహం ఉండాలన్నారు. ఈ విధమైన సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని, మౌలిక వసతుల నుండి ఆరోగ్య, విద్య, పర్యావరణ పరిరక్షణ, సాంకేతికత, మరియు ఆర్థిక రంగాల్లో స్వల్ప, మధ్య, మరియు దీర్ఘకాల ప్రణాళికలతో అభివృద్ధి దిశగా ముందుకు సాగడం ప్రధాన ఉద్దేశ్యంగా తయారుచేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, నెల్లూరు, ఆత్మకూరు, కావలి ఆర్డీవోలు అనూష, పావని,వంశీకృష్ణ,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

త్రిసభ్య కమిటీ ఊసేది ?

మొదటి పేజీ తరువాయి..

మొత్తం వ్యవహారంలో సిఎస్ఆర్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల గోల్మాల్ వ్యవహారం కూడా ఇప్పుడు ప్రస్తావనకు వస్తుంది. ఆ పద్దులో సుమారుగా 15 నుంచి 20లక్షల రూపాయల వరకు పనులు చేసినట్లుగా రికార్డులు నమోదు అయ్యాయి. అయితే ఆ పనులు ఏమి కళాశాలలో కనిపించకపోవడం గమనార్హం. చెక్ పవర్ ఉన్న వారే ఇష్టానుసారంగా బిల్లులు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. తిలా పాపం తలా పిడికెడు ధోరణితో అందరూ కలసి త్రిసభ్య కమిటీ అంశాన్ని అటకెక్కించారని సమాచారం.

నుడా లేఅవుట్ భూసేకరణపై ఆర్డీవో సమీక్ష

విశాలాంధ్ర - జలదంకి: జమ్మలపాలెం మెగా నుడా లేఅవుట్ భూసేకరణ పై కావలి ఆర్డీవో వంశీకృష్ణ జలదంకి మండల తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. వివిధ కారణాలతో కొందరు రైతులకు పరిహారం అందకపోవడంతో, వారు అర్జీలు అధికారులకు అందజేశారు. ఈ క్రమంలో ఆర్డీవో అర్జీదారులతో, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. కొందరికి లీగల్ హెయిర్ సర్టిఫికెట్ అందజేయాలని, కొందరు రైతులతో ధర విషయమై ఆర్డీఓ తెలియజేశారు. త్వరితగతిన భూ సేకరణ చేస్తామని ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రమీల, సీనియర్ అసిస్టెంట్ శ్రీజ, జమ్మలపాలెం మాజీ సర్పంచ్ నక్కా మాధవరావు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఆలివి వలల నుంచి మమ్మల్ని రక్షించండి

విశాలాంధ్ర - అనంతసాగరం: సోమశిల జలాశయంలో అలివి వలల వేటతో తమకు తీవ్ర ఇబ్బంది ఉంది అని సోమశిల జలాశయ చైర్మన్ వేలూరు కేశవ చౌదరి ను కలిసి విన్నవించుకున్న స్థానిక మత్స్యకారులు.. జలాశయంలో చేపలు పట్టుకొని బతికే తమకు జలాశయంలో నిషేధిత అలివివలలతో బయట వ్యక్తులు చేపల వేట వల్ల తమకు చేపలు అందక తీవ్ర కష్టంగా ఉందని వారు తెలిపారు. దీనిపై సోమశిల చైర్మన్ కేశవ చౌదరి స్పందిస్తూ సంబంధిత అధికారులతో వీటి నివారణ పై చర్యలు చేపడతామని తెలిపారు. చట్టాన్ని వ్యతిరేకించే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

శ్మశానం ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర - ముత్తుకూరు: అనాదిగా తమ గ్రామానికి చెందిన దళితులు ఏర్పాటు చేసుకున్న స్మశాన స్థలాన్ని గ్రామానికి చెందిన ఒకరు తమదంటూ కోర్టుకు వెళ్లడం జరిగిందన్నరు. బుధవారం మండలంలోని పంట పాలెం గ్రామానికి చెందిన దళితులు సర్పంచ్ ఆలపాక సీనయ్య, ఉప సర్పంచ్ బ్రహ్మానందం ఆధ్వర్యంలో తాసిల్దార్ శ్రీనివాసులును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పూర్వీకుల నుండి దళితుల స్మశానంగా ఉందని, తమ పూర్వీకులు కూడా ఉండా చనిపోవడంతో అక్కడే కూర్చి పెట్టడం జరిగిందన్నారు. అయితే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆ స్థలం కామకు పట్టా భూమి అంటూ కోర్టును ఆశ్రయించడం జరిగిందని దీంతో తాము చేసేదిలేక అధికారుల దృష్టికి తీసుకొని రావడం జరిగింది అన్నారు. అధికారులు స్పందించి తమకు స్మశాన స్థలాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు.

నెల్లూరులో కూటమి ప్రభుత్వంపై 'యువత పోరు'

మొదటి పేజీ తరువాయి..

ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసేంతవరకు పోరా టాలను ఆపేది లేదని స్పష్టం చేసినమాజీ మంత్రి కాకాణి.ఉద్యోగాల కల్పన లేకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను,ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెనల బకాయిలు చెల్లించకుండా, వైద్య విద్యను ప్రైవేటీకరిస్తూ విద్యార్థులను నిలు వునా మోసగించిన కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి బకా యిలు చెల్లించేలా అన్ని జిల్లా కేంద్రాల్లో తలపెట్టిన యువత పోరు కార్యక్రమం నెల్లూరు నగరంలో డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాల యానికిచేరుకుని జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించడం జరిగిం దన్నారు. కూటమి ప్రభుత్వం ఈరోజు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హా మీని కూడా నెరవేర్చక పోవడంతో ప్రజాగ్రహానికి గురైందని, ఇవా ళ విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లిం చకపోవడంతోవారు చదువులకు దూరం అవుతున్నారని కాకాణి మండిపడ్డారు. అటు ఉద్యోగ కల్పన ఏమైనా సాగుతుందా అని ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూడాచంద్రబాబు ప్రభుత్వం మొం డి చెయ్యి చూపిందని, ఇది ఒక దుర్మార్గ పుపాలనగా అభివర్ణిం చారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతో నాడు వైస్ రాజ శేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తీసుకువచ్చారని తెలి పారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాన్ని మరింత మెరుగ్గా అమలు చేస్తూ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ ప్రవేశపెట్టారని అన్నారు.చంద్రబాబు గవర్నమెంట్ లో పెండింగ్ లో పెట్టిన 2 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబ ర్స్మెంట్ బకాయిలను కూడా జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత క్లియర్ చేయడం జరిగిందన్నారు. అయితే నేడు కూటమి సర్కార్ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా వా రిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు విద్యార్థులకు సంబంధించి ఆరు క్వార్టర్స్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెం డింగ్‌లో ఉన్నాయనిఇలా అయితే విద్యార్థుల చదువులు ఎలా సాగు తాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయి లు పెండింగ్‌లో ఉన్న కారణంగాకొన్ని చోట్ల కళాశాల వారు విద్యా ర్థులకు సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం లేదన్నారు.ఈ పరిస్థితుల్లో పేద వాడు ఉన్నత విద్యను ఏ విధంగా అభ్యసించ గలడనిదీనికి కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.అంతేకాకుండా నిరుద్యోగుల కు ఇస్తామన్న 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి హామీ కేవలం ప్రకటనకే పరిమితమైంది అన్నారు.అధికారంలోకి వస్తే 25 వేల పోస్టుల తో మెగా డీఎస్సీ ఇస్తామన్న చంద్రబాబుప్రభుత్వంలోకి వచ్చిన తర్వాతకేవలం16 వేల పోస్టులతో డీఎస్సీని ప్రకటించి10 నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు నోటిఫికేషన్ విడుదల చేయ కుండా జాప్యం చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుం టున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2 లక్షల మంది వాలంటీర్ల జీవితాలు రోడ్డున పడ్డాయన్నారు. కాంట్రా క్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాక పోవడంతోవారంతా అభద్రతా భావనలో ఉన్నారన్నారు. భవిష్య త్తులో తెలుగుదేశం పార్టీ ప్రజలకు చేస్తున్న అన్యాయాలపై గట్టి పోరాటం సాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నియోజకవర్గాల సమన్వయకర్తలు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి,ఆనం విజయ్ కుమార్ రెడ్డి, మేకపాటి రాజగోపాల్ రెడ్డి, కిలివేటి సంజీవయ్య, బుర్ర మధుసూ దన్ యాదవ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి,ఎంఎల్ సిమేరిగ మురళి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగా ర్జున, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి, వైసిపి నాయ కులు మహిళా కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జలాశయాన్ని సందర్శించిన ప్రాజెక్టు చైర్మన్ కేశవ చౌదరి

విశాలాంధ్ర - అనంతసాగరం: మండలం సోమ శిల జలాశయాన్ని బుధవారం ప్రాజెక్ట్ చైర్మన్ వేలూరు కేశవ చౌదరి తొలిసారి బాధ్యతలు చేపట్టి న తర్వాత సందర్శించారు. ఈ సందర్భంగా సోమ శిల ప్రాజెక్టు వర్క్‌చార్జ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల పాటి రామయ్య, ప్రాజెక్ట్ వర్క్ చార్జ్ ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు ఘనంగా సన్మానించారు. ప్రాజెక్టులో సిబ్బంది కొరత ఉందని ప్రాజెక్ట్ చైర్మన్ కేశవ చౌదరి దృష్టికి తీసుకుని వెళ్లారు. దీనిపై ప్రాజెక్ట్ చైర్మన్ స్పందిస్తూ మంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్తామని త్వరలో సిబ్బంది కొరత లేకుండా ఔట్సోర్సింగ్ లో భర్తీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కంట్రోల్ రూమ్, క్రస్ట్ గేట్లు పరిశీలించారు వివరాలను ప్రాజెక్ట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జంజం నారాయణ, ఉదయగిరి శ్రీకాంత్, గుడిపాటి రవి జనసేన నాయకులు గుడిపాటి వేణు, తదితరులు పాల్గొన్నారు.

వెలుగొండ ప్రాజెక్టుకు భారీగా నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర - జలదంకి: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు భారీగా నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. మాలకొండ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మెట్ట ప్రాంతానికి వరప్రదాయని అయిన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ప్రకాశం, నెల్లూరు, కడప మెట్ట ప్రాంతాలకు త్రాగునీరు సాగునీరు అందిస్తున్న ఈ ప్రాజెక్టుకు ఈ ప్రాంతానికి చెందిన శాసనసభ్యులు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీసి భారీగా నిధులు కేటాయింపు జరిగేలా చూడాలన్నారు. సుమారు మూడు లక్షల 80వేల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించే ఈ ప్రాజెక్టు విషయంలో జాప్యం జరుగుతున్నందుకు విచారం వ్యక్తం చేస్తూ ఈ ప్రాంత శాసనసభ్యులు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్లో భారీగా నిధులు కేటాయింపు చేయడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

కావలి ఎమ్మెల్యేని కలిసిన బీద రవిచంద్ర

విశాలాంధ్ర - కావలి: కావలి ఎమ్మెల్యేని దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని బుధవారం ఆయన నివాసంలో బీద రవిచంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీగా ఎన్నిక కావడంలో సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బీద రవిచంద్రని ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.

పరీక్ష సామగ్రి అందజేత

విశాలాంధ్ర - కొండాపురం: మండల కేంద్రం లోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, కొండాపురం నందు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పూసల సంఘం అధ్యక్షులు పొదిలి రాము బుధవారం 35 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, జామెంట్రీ సామగ్రి తదితర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ రహీం, సీనియర్ ఉపాధ్యాయులు విష్ణు, ఉపాధ్యాయులు, మండ ల ఉపాధ్యక్షులు పోలినేని చంద్రబాబు, ఎస్ఎంసి చైర్మన్ పొదిలి లక్ష్మన్న, బీసీ సాధికార సమితి స్టేట్ మెంబర్ పొదిలి రాము పాల్గొన్నారు.

మన్నవ రవిచంద్రను కలిసిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి: జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర స్వగృహానికి ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు విచ్చేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు వీరితో కలిసి కావలి కమ్మ సేవా సమితి అధ్యక్షులు మాకినేని మాల్యాద్రి నాయుడు, వారి కమిటీ సభ్యులు, టిడిపి శ్రేణులు తేనేటి విందులో పాల్గొన్నారు.

ఇంటింటికి చెత్త బుట్టను పంపిణీ చేసిన సయ్యద్ ఆరీఫా

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ లోని 7 వ వార్డు సభ్యురాలు విద్యావంతురాలు, ఎస్టి,ఎస్సి,బిసి, మైనారిటీ యునై టెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు, సయ్యద్ ఆరీఫా తన 7 వ వార్డులో స్థానికులకు చెత్త ను బయట వేయ వద్దని,చెత్త బుట్టల్లోనే వెయ్యాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కుంటే,ఆరోగ్యం గా ఉంటామని అవగాహన కల్పించి,చెత్త బుట్టల ను కడియాల పాలెం లోని స్వంత నిధులతో ప్రతి ఇంటికి పంపిణి చెసిన సయ్యద్ ఆరీఫా.

హుండీ పగలగొట్టి నగదు దోచుకెళ్లిన దుండగులు

విశాలాంధ్ర-వరికుంటపాడు: ఈ మధ్యకాలంలో దొంగలు గ్రామ శివారులలో ఉండే ఆలయాలను టార్గెట్ చేసుకొని హుండీలు పగులగొట్టి నగదు దోచుకెళ్లడం కొనసాగుతున్నది. ఆ క్రమంలో మండలంలోని పామూరు పల్లి గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ సుబ్బరాయుడు స్వామి ఆలయంలో కూడా హుండీ పగలగొట్టి నగదు దోచుకు వెళ్ళినట్టు గ్రామస్తులు తెలిపారు.

కార్పొరేషన్ పరిధిలోని పార్కులను ఆధునీకరించాలి

:జనతా వాకర్స్ అసోసియేషన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జనతా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు నగర కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ను సూపర్ సూపరింటెండెంట్ ఇంజనీర్లను కలసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.పై కార్యక్రమంలో జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో 64 పార్కులు ఉన్నాయని సహజంగా పార్కుల్లో వాకింగ్ ట్రాక్లు, యోగా సెంటర్లు, మినీ జిమ్ములు, స్విమ్మింగ్ పూల్స్, షటిల్ కోర్టులు, కబడ్డీ కోర్టులు వివిధ ఆటలకు సంబంధించిన గేమ్స్ కు సంబంధించిన కోర్టులు చిన్నపిల్లలకు ఆట వస్తువులు వివిధ బొమ్మలు వృద్ధులకు సిమెంట్ బల్లలు, స్కేటింగ్ కోట్లు, కరాటే కోట్లు, మంచినీరు పచ్చని మొక్కలు విద్యుత్ సౌకర్యం టాయిలెట్స్ డ్రైనేజీ సిస్టం మొదలెగినవి తప్పకుండా ఉండాలని కానీ కొన్ని పార్కులలో ఇవన్నీ నిరుపయోగంగా ఉన్న పరికరాలను జిమ్ములను తక్షణమే అభివృద్ధి పరచాలని వాకింగ్ ట్రాక్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందుబాటులో ఉంచాలని అదేవిధంగా కొత్త కొత్త జాతుల మొక్కలను పెంచాలని ప్రైవేట్ వ్యక్తుల నుండి వారి ఆక్రమణల నుండి పార్కులను కాపాడాలని అధికారులు నిత్యం అన్ని పార్కులను విజిట్ చేయాలని పార్కుల్లో ఆహ్లాదాన్ని అందాన్ని ఆక్సిజన్ ని ఇచ్చే మొక్కలను ఎక్కువ సంఖ్యలో పెంచాలని కార్పొరేషన్ పరిధిలోని అన్ని పార్కులలో వ్యాపార సంస్థలు లాభాపేక్షతో చేసే కార్యక్రమాలకు విధిగా రుసుమును వసూలు చేయాలని అలాగే కార్పొరేషన్ పరిధిలోని అన్ని పార్కులలో క్రీడాకారులకు, వాకర్స్కు వారి అసోసియేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేసుకునేందుకు పార్కుల్లో ఉచిత వసతిని ఏర్పాటు చేయాలని ఉచిత శిక్షణా తరగతులు ఉచిత పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాలు రక్తదాన శిబిరాలు మెడికల్ క్యాంపులు ఇతర ఆరోగ్యకరమైన ఆరోగ్యానికి సంబంధించిన వ్యాయామానికి సంబంధించిన అవేర్నెస్ కార్యక్రమాలు జరుపుకునేందుకు అవకాశం ఇవ్వాలని ఎక్కడికక్కడ స్థానిక పార్కులలోనే అనుమతులను మంజూరు చేయాలని జాతీయ పర్వదినాలు, జాతీయ నాయకుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహణకు సహితం ఉచిత అనుమతులు ఇవ్వాలని జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ తరపున కోరారు.పై కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు కాయల.మధు పులిచెర్ల. ఉదయ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు తిరకాల.శివ గౌడ్ జిల్లా కార్యదర్శులు తణుకు.ముని బాబు పైడి.చరణ్ తేజ మరియు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సర్వేపల్లి నియోజకవర్గంలోని పైనాపురం పంచాయతీలో రెండు గిరిజన కాలనీలున్నాయి.చిన్న సంఘం కాలనీలో 88 మందికి ఆధార్ కార్డులు, 60 కుటుంబాలకు రేషన్ కార్డులు లేవు, 19 మందికి అర్హత ఉన్నా పింఛన్ రావడం లేదు తోటపల్లిగూడూరు మండలం మాచర్లవారిపాళెం సచివాలయం పరిధిలో మాచర్లవారిపాళెం, మల్లికార్జునపురం ఉన్నాయి.రెండు గ్రామాల్లో కలిసి 180 మందికి ఆధార్ కార్డులు లేవు ఆధార్ కార్డులు లేక అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు పేదలు దూరమవుతున్నారు. కలెక్టర్ తో పాటు ఐటీడీఏ అధికారులు, ఎంపీడీఓలు, సచివాలయ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించాం సచివాలయ ఉద్యోగులు ఐదేళ్ళ కార్యాలయాలకు పరిమితమై ప్రజల సమస్యలపై దృష్టి పెట్టలేదు.పేదల కోసం ఒక్కో సచివాలయం పరిధిలో 11 మందికి ప్రభుత్వం ఉద్యోగాలిస్తే ప్రజల కనీస అవసరాలను పట్టించుకోరాఅని ప్రశ్నించామన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆధార్ కార్డులు లేని వారి వివరాలను సేకరించడంతో పాటు వారికి ఆధార్ నంబర్ జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సుమారు 40 వేల మందికి పైగా గిరిజనులున్నారు..ఆధార్ కార్డులు లేని వారిలో 90 శాతం మంది గిరిజనులే ప్రతి పంచాయతీ పరిధిలో 100 శాతం మంది ఆధార్ కార్డులు పొందేలా లక్ష్యం పెట్టుకుని ముందుకెళుతున్నాం అమాయకులు, నిరక్షరాస్యులైన గిరిజనులకు ప్రభుత్వంఇచ్చిన భూములను కూడా పెద్దలు లాగేసుకుంటున్నారు గత ఐదేళ్లలో గిరిజనులకు జరిగిన అన్యాయాలపై విచారణ జరిపి వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందిఅని సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి అన్నారు

ఘనంగా వైసిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర -ముత్తుకూరు: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన రోజు సందర్భాన్ని పురస్కరించుకుని మండల వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర అభివృద్ధికి ఎంత కృషి చేశారు న్నారు. అలాగే మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎంతో ఆర్థిక సహకారం కూడా చేయడం జరిగిందన్నారు. సర్వేపల్లి మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -రాపూరు : పిఠాపురంలో ఈనెల 14 వ తేది జరుగుతున్న జనసేనా పార్టీ 12 ఆవిర్భావ దినో త్సవేడు కాలం సందర్భంగా రాపూ రు లో జనసేనా వేంకటగిరి నియేజ క వర్గ సీనియర్ జనసేన నాయకు లు తోటా కిష్టయ్య అద్వార్యాన రాపూరు లోని పిచ్చి రెడ్డి కళ్యాణ మండపం ఎదుట రాపూరు మం డల వీరు మహిళా మండలి జన సేన అధ్యక్షురాలు కొండాపురం కస్తూరి,రాపూరు మండల జన సేన నాయకులు జల్లెళ్ల రాజేష్ మాజీ ప్రజారాజ్యం పార్టీ మండల అధ్య క్షులు గుండు రాఘవయ్య మండల నాయకులతో ముందస్తు జనసేనా 12 వ ఆవిర్భావ దినోత్సవ వెడు కలను కెక్ కట్ చెసి బాణా సంచా రాలతో జై జనసేన జై పవన్ కళ్యా ణ్ అనే నినాదలతో యువత సంబ రాలు జరుపుకొన్నారు.ఈ సంద ర్భంగా సీనియర్ నాయకులు తోటా కిష్టయ్య మాట్లాడుతూ.ఈనెల 14 వ తేది పిఠాపురంలో జరిగే 12 వ జనసేనా ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వెంకటగిరి నియేజక వర్గం లోని ఆరు మండలాల నుంచి ఈ నెల 13 వ తేది గురు వారం సాయంత్రం 5 గం లకు బస్సులు బయలు దెరు తాయని రాపూరు నుండి 2 బస్సులు మండల నాయకులు కొండాపురం కస్తూరి, జల్లెళ్ల రాజెష్,గుండు రాఘవయ్య అద్వార్యాంలో బయలు దెరుతా యని మండలం లోని జనసేన నా యకులు కార్యకర్తలు బయలు దెరి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జయప్రదం చెయ్యాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణగా పటిష్టంగా చట్టాలను చేయాలి

మహిళల ఆర్థిక ఎదుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

బడ్జెట్ సమావేశంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్.

విశాలాంధ్ర-జలదంకి: మహిళల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో బుధవారం బడ్జెట్ సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తమ వాణి వినిపించారు. మహిళలు అన్ని రంగాలలో రాణించేలా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని అందుకు నిదర్శనమే నాటి తెలుగుదేశం ప్రభుత్వంలో దివంగత నేత, అన్న నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. ఎన్నికల సమయంలో కలలకు రెక్కలు డాట్ కామ్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చామని ఆ హామీని నెరవేర్చి ఆడపడుచులకు అండగా నిలవాలని కోరారు. మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించి సమాజంలో వారిని శక్తివంతులుగా తీర్చిదిద్దాలని సభాముఖంగా తెలియజేశారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అసెంబ్లీలో మహిళలకు రక్షణ ,ఆర్థిక భరోసా, ఉద్యోగ కల్పన గురించి మాట్లాడడం పట్ల మహిళా మణులు, మహిళా సంఘాలు, సీనియర్ సిటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులు విక్రయిస్తే చర్యలు

- ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్: పర్యావరణ పరిరక్షణకై ప్రభుత్వం నిర్దేశించిన 120 మైక్రోన్ల కన్నా తక్కువ స్థాయి ప్లాస్టిక్ ఆధారిత ఉత్పత్తు లను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య హెచ్చరించారు. స్థానిక స్టోన్ హౌస్ పేట ప్రాంతంలో 9 ప్లాస్టిక్ ఉత్పత్తుల హోల్సేల్ దుకాణాలపై మంగళ వారం రాత్రి ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాడుల్లో నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ 80 కేజీల ఉత్పత్తులను గుర్తించి సీజ్ చేశారు. దుకాణాల యజమానులకు 60 వేల రూపాయల జరిమానా విధించి, మరోసారి నిషేధిత ఉత్పత్తుల విక్రయాలు జరిపితే దుకాణాలను శాశ్వతంగా సీజ్ చేస్తామని హెచ్చరించారు. నిషేధిత ఉత్పత్తుల తయారీ, రవాణా, నిల్వ, విక్రయం, కొనుగోలు చట్టవ్యతిరేకమైన చర్యలని ప్రజ లంతా అవగాహన పెంచుకుని, బాధ్యతగా ప్రవర్తించాలని సూచించారు. నిషేధిత ఉత్పత్తులపై క్రయ,విక్రయాల పై తమకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ తెలియజేసారు.

పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచండి: మేయర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విద్యార్థులకు స్టేషనరీ అందించిన మార్చి 17వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలలో నెల్లూరు నగరపాలక సంస్థ మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని మేయర్ స్రవంతి జయవర్ధన్ ఆకాంక్షించారు. కార్పొరేషన్ కార్యాలయం మేయర్ చాంబర్లో నగరపాలక సంస్థ మున్సిపల్ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న 1425 మంది విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన స్టేషనరీ సామాగ్రిని మేయర్ బుధవారంపంపిణీ చేసారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఏలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలను విజయవంతంగా ముగించాలని సూచిం చారు.ప్రైవేటు స్కూళ్లకు దీటుగా మున్సిపల్ హైస్కూళ్ల విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించి నెల్లూరు నగరపాలక సంస్థకు మంచి పేరు తీసుకురావాలని మేయర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోని 16 మున్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్టీ ఆవిర్భావ దినోత్సవంపై కార్యకర్తల పెదవి విరుపు

విశాలాంధ్ర - ఉలవపాడు: వైసీపీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నేపథ్యంలో మండల కేంద్రమైన ఉలవపాడు లోని దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైసీపీ పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు అయితే గతంలో పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఆర్భాటంగా నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యకర్తలు లేక మండల నాయకులు సరిగా పట్టించుకోక సమన్వయం చేసుకోవడంలో విఫలమవడంతో కనీసం పట్టుమని పదిమంది కూడా కార్యకర్తల లేక ఎప్పుడు రాని ఎవరో ముగ్గురు నలుగురితో మమ అనిపించారు కనీసం రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సరైన పూలమాల కూడా వేయలేకపోయారు అక్కడకు వచ్చిన పదిమందికి కూడా కట్ చేసిన కేక్ సరిపోలేదనే భావన స్పష్టంగా కనబడింది వచ్చిన పదిమందికి కూడా కుర్చీలు కూడా ఏర్పాటు చేయలేదు ఈ వైఖరిని గమనించిన వైసీపీ అభిమానులు కొంతమంది నిర్లక్ష్యం చేత పార్టీకి పరిస్థితి దాపురించిందని మండలంలో ఉన్న ఎంపీటీసీలు జడ్పీటీసీలు సర్పంచులు వార్డు మెంబర్లు కూడా ఈ కార్యక్రమానికి దూరంగా ఉండటంతో మండలంలో ఈ కార్యక్రమం చర్చినియాంశంగా మారింది.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: మండలంలోని పార్టీ కార్యాలయంలో వైసీపీ 15 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మండల కన్వీనర్ అనుమోలు లక్ష్మీ నరసింహం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జెండా ఎగరవేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కాకు వెంకట స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం అంటే ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన తనయుడు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. చంద్రబాబు ఎన్నికల్లో అబద్ధాలు చెప్పి అధికారం దక్కించుకున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి అబద్ధాలు చెప్పలేదు కాబట్టి సీఎం కాలేదని అన్నారు. పెన్షన్ తప్ప ఒక్క సంక్షేమ పథకం కూడా అందడం లేదని విమర్శించారు. రాబోయే 2029లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సరే అధికారంలోకి వైసీపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలలోనే ప్రజలు ఛీ కొడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మరల జగన్మోహన్ రెడ్డి సీఎం కావడం ఖాయం అన్నారు. పోలినేనిపాలెం ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో 40శాతం ఓటు బ్యాంకు కలిగిన పార్టీ వైసీపీ అని అన్నారు. సింహం సింగిల్గా వస్తుంది అనే విధంగా జగన్మోహన్ రెడ్డి కూటమిపై పోటీ చేశారని గుర్తు చేశారు. మరింత బలోపేతం చేసి అధికారంలోకి వచ్చేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేస్తామని అన్నాడు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కట్టా హనుమంతురావు, పెయ్యల మల్లికార్జున, గుత్తా గోపి, నాగిరెడ్డిశివరాం రెడ్డి, పొట్టేళ్ల క్రిష్టయ్య, బచ్చు శ్రీనివాసులు, పరిటాల సింగయ్య, ప్రగడ శ్రీనివాసులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కాలనీలో నాగేంద్రుడు దర్శనం అద్భుతం

- స్థానికంగా వేలాదిమంది భక్తులు దర్శనం
- గత రెండేళ్లుగా దర్శనమిస్తున్న నాగేంద్రుడు

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు బిసి కాలనీలో విశ్వనాథ స్వామి ఆలయంలో నాగేంద్రుడు గత రెండేళ్ల గా దర్శనమిస్తూ ఉండడంతో స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నాగేంద్రుని దర్శనం చేసుకోవడం విశేషం.ఎన్నడూ లేని విధంగా విశ్వ నాథ స్వామి ఆలయం చుట్టూ తిరుగుతూ పలువురు గంట పడటంతో ఆ నోట ఈ నోట మండల వ్యాప్తంగా చర్చకు దారితీసింది .సమాచారం తెలుసుకున్న శివయ్య భక్తులు ప్రత్యేకంగా ఆలయానికి విచ్చేసి తమ మొక్కలు తీర్చుకుంటున్నారు. మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ విశ్వనాథ స్వామి వారి యొక్క దేవస్థానం వద్ద ప్రత్యక్షంగా నాగేంద్రుడే స్వామి వారి యొక్క సేవలో పాల్గొనడం గమనార్హం పురాణాల ప్రకారం. శ్రీకాళహస్తీశ్వరుని సర్పము సాలీడు ఏనుగు ఈశ్వరుని సేవించినట్లు ఇక్కడ నాగుపాము విశ్వనాధుని సేవించడం చిత్రమైన సంఘటన, వేలాది భక్తులు ముందు నాగేంద్రుడు స్వామి వారి యొక్క పుట్టలో నుంచి బయటికి వచ్చి వేప చెట్టు మీద దర్శనం, అందరం ముందు స్వామివారు పుట్టలోకి వెళ్లడం నాగుపాము శివలింగంపై పడగ విప్పడం, అందరిని ఆశ్చర్యపరిచే ఒక అద్భుతమైన సంఘటన. ఇక్కడ ఏటా జరిగే శివరాత్రి మహోత్స వాలకు వేలాది భక్తులు స్వామి వారిని కళ్యాణం లో పాల్గొంటారు. ఏకాంత సేవలో కొన్ని వేల స్వీట్లు పండ్లను స్వామి వారి వద్ద ఉంచి సంతానం లేని భక్తులు ఆ ప్రసాదాన్ని స్వీకరిస్తే సంతానం కలుగుతుందని భక్తులు ప్రగాఢ విశ్వాసం. ఇక్కడున్న నాగుపాము వీడియోలు ఇటీవల ప్రచార మాధ్య మాలలో వైరల్గా మారాయి నిత్యం పూజారి శ్రీనివాసులు నాగేంద్రుని సేవలో ఉంటూ భక్తులకు నాగేంద్రుని విశిష్టతను వివరిస్తూ భక్తుల కొంగు బంగారం గా ప్రసిద్ధికెక్కిస్తున్నారు. ముఖ్యంగా ఈ శివరాత్రి నుండి బిసి కాలనీ ఆలయం నాగేంద్రుడి దర్శనంతో ప్రత్యేకతను సంతరించుకుంది. ఇందులో భాగంగా నిత్యం భక్తులు విచ్చేసి నాగేంద్రుని దర్శనం పై చర్చించుకుంటున్నారు. అదేవిధంగా తమ ముక్కులను సైతం తీర్చుకుంటున్నారు. ఏది ఏమైనా బీసీ కాలనీ విశ్వనాధుని ఆలయం భక్తుల కొంగుబంగారంగా మారడం చెప్పుకోదగ్గ విషయం.

ఘనంగా 12వ జనసేన ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - అనంతసాగరం: అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలోని బుధవారం 12వజనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆదేశాల మేరకుముత్తం శెట్టి కృష్ణ, మండల అధ్యక్షులు రవి ఉదయగిరి ఆధ్వర్యంలో వేణు గుడిపాటి పర్యవేక్షణలో జరిగినది. కార్య క్రమం లో ముఖ్య అతిథులుగా ఆత్మకూరు నియోజక వర్గ జన సేన పార్టీ ఉపాధ్యక్షులు కంటే శ్రీనివాస్ భరత్, సోమశిల మాజీ సర్పంచ్ ఉప్పుల విజయ్ కుమార్, సోమశిల డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ ప్రసాద్ నాయుడు, సోమశిల మాజీ ఉపసర్పంచ్ ఉప్పలపాటి శ్రీనివాసులు,టీడీపీ సీనియర్ నాయకులు సాంబయ్య నాయుడు ,హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు కాన గల రమణయ్య హాజరయ్యారు. తొలిత ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు అంటే శ్రీనివాస్ భరత్, సోమశిల మాజీ సర్పంచ్ ఉప్పల విజయ్ కుమార్, సోమశిల ఉత్తర కాలువ అధ్యక్షులు పెంచల ప్రసాద్ నాయుడు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఉదయగిరి రవి జనసేన జెండా ఎగరవేశారు. సోమశిల మాజీ సర్పంచ్ ఉప్పల విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ ఉప్పలపాటి శ్రీనివాసులు, హ్యూమన్ రైస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కనగల వెంకటరమణయ్య, జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు కంటే శ్రీనివాస్ భరత్ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ గురించి అనంతరం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కేకును ముఖ్య అతిథులుకట్ చేసి జనసేన, తెలుగుదేశం నాయకులకు, అభిమానులకు తినిపించారు.స్వీట్స్ ను పంచిపెట్టారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆత్మకూరు నియోజవర్గ స్థాయిలో ముందుగా మేము జరుపుకోవడం ఆనందంగా ఉందని కంటే శ్రీనివాస్ భరత్, ఉదయగిరి రవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ నాయకులు రామ కృష్ణ ,నరేంద్ర ధోని ,సత్యాల తిరుపాలు, తెలుగుదేశం నాయకులు జంజం నారాయణ, అబ్దుల్ రెహమాన్, సుంకర వెంకటసుబ్బయ్య, శానం బోయిన పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలులో వైకాపా 15వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు వైకాపా మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోసూపర్ సిక్స్ లేదు ,డూపర్ సిక్స్ లేదు అని ఎద్దేవా చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం అంటే ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. చంద్రబాబు ఎన్నికల్లో అబద్ధాలు చెప్పి అధికారం దక్కించుకున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి అబద్ధాలు చెప్పలేదు కాబట్టి సీఎం కాలేదని అన్నారు. పెన్షన్ తప్ప ఒక్క సంక్షేమ పథకం కూడా అందడం లేదని విమర్శించారు. రాబోయే 2029 లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సరే అధికారంలోకి వైకాపా రావడం ఖాయం అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలలోనే ప్రజలు ఛీ కొడుతున్నారని దాసరి భాస్కర్ గౌడ్ విమర్శించారు. రాష్ట్రంలో మరల జగన్ మోహన్ రెడ్డి సీఎం కావడం ఖాయం అన్నారు. మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 40% ఓటు బ్యాంకు కలిగిన పార్టీ వైకాపా అని అన్నారు. మరింత బలోపేతం చేసి అధికారంలోకి వచ్చేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేస్తామని అన్నాడు. మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి అంతకుముందు కేకులు కట్ చేసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ, సాయి మోహన్ రెడ్డి, జెట్టి సురేందర్ రెడ్డి,ముంగర రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,అవుల తులసి రామ్ యాదవ్, గుంజి రమేష్ ,తుపాకుల గిరి, వెంకటరమణ గౌడ్, దయాకర్ ,మహేంద్ర వర్మ, కోటీశ్వరుగౌడ్, మండల వ్యాప్తంగా వైకాపా నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర - రాపూరు: మండలంలోని గోనుపల్లి గ్రామంలోని హరిజనవాడకు చెందిన మస్తానయ్య మృతి చెందారు. ఆయన అంత్యక్రియలకు స్థానిక టీడీపీ నాయకులు ఈగ రాజారెడ్డి హాజరైయ్యారు. మస్తానయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ కండె రమణయ్య, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

విశాలాంధ్ర - కావలి: కావలి పట్టణంకి చెందిన టిడిపి సీనియర్ నేత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ విజయలక్ష్మి కుమార్తె హరిప్రియ వివాహ కార్యక్రమం బుధవారం జలదంకి మండలం జమ్మలపాలెం కెవిఆర్ కన్వెన్షన్లో జరిగింది. శాసనమండలి సభ్యులు బీద రవిచంద్రయాదవ్, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారా వుతో కలిసి నూతన వధూవరులను ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆశీర్వదించారు.

వెపినాపి, నెల్లెపల్లిలో 'పొలం పిలుస్తుంది'

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మండలంలోని వేపినాపి, నెల్లెపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిం చడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సోము సుందరం తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు తెలియజెస్తూ వరి పంట సాగు చేసే రైతులందరూ వరి కోత తర్వాత ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వివరాలను నమోదు చేసుకోవాని సూచిం చారు. కావున ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు.